




కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తన గెలుపుకు పనిచేస్తాయని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాల్వంచ డివిజన్ 42వ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కనగాల నారాయణ రావుగెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఆయన డివిజన్లోని ప్రతి ఒక్కరిని కలుసుకుంటూ తన గెలుపు కు దోహదపడాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, డివిజన్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని తద్వారా వేగవంతంగా అభివృద్ధికి శ్రీకారం చుడతానని ఓటర్లకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని ప్రచారంలో ఆయన ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ఆడపడుచుల కోసం ఉచిత బస్ ప్రయాణం, డ్వాక్రా రుణాలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మహిళల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వం మాదన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేయగల సత్తా ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని ఇతర పార్టీల నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి ఓటర్లు మోసపోవద్దు అన్నారు. త్వరలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుందని 42 డివిజన్లో ఉన్న అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు అందేలా తాను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. నిరుపేదల సొంతింటి కలను సహకారం చేసేందుకు జిల్లా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని, పాల్వంచ పట్టణంలో కార్పొరేషన్ డివిజన్లో పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ పలు దపాలుగా రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన ప్రచారాలలో నిరుపేదల ఇండ్లకు అత్యంత ప్రాముఖ్యతను ఇస్తానని మంత్రి హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

- భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, విశాలభారతి

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలే

# నా గెలుపుకు శ్రీరామరక్ష

### గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న కనగాల నారాయణ రావు



ప్రజా దీవెనలు నాకు పుష్కలంగా ఉన్నాయి

డివిజన్ ప్రజలు నాకు అత్యంత ఆత్మీయులు

42వ డివిజన్లో విస్తృత ప్రచారం



## కనగాల నారాయణ రావు గెలుపుతోనే 42 డివిజన్ అభివృద్ధి

కనగాల నారాయణ రావు గెలుపుతోనే 42వ డివిజన్ అభివృద్ధి చెందుతుందని, ఓటర్లు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కనగాల హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలస్వామి లక్ష్మీనారాయణ ఓటర్లను కోరారు.

## ప్రచారంలో కనగాలకు ఓటర్ల బ్రహ్మరథం..

ప్రచారంలో 42వ డివిజన్ ఓటర్లు కనగాల నారాయణ రావుకు బ్రహ్మరథం పడుతున్నారు. తప్పకుండా ఓట్లు వేసి మిమ్మల్ని గెలిపించుకుంటామని ఓటర్లు అవనీయంగా చెబుతున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం అద్భుతంగా ఉందని ప్రజలు కొనియాడుతున్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో తమ ఓట్లు కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులకే వేస్తామని గంటా పదంగా చెబుతున్నారు. తమ డివిజన్ కు కావలసిన సౌకర్యాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతాయని అందుకోసం తాము హస్తం గుర్తుపైనే ఓట్లు వేస్తామని కనగాల నారాయణ రావు అన్నకు అక్క చెల్లెల్లు, అన్నదమ్ములు, మేధావులు హామీ ఇస్తున్నారు.



# మీ ఆడబిడ్డలా వస్తున్న ఆదరించండి



## మీకు సేవ చేసే అవకాశాన్ని కల్పించండి

## కుర్చీ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించండి


### అందరి సహకారంతో 42వ డివిజన్‌ను అభివృద్ధి చేద్దాం..

### ప్రచార హోరుతో స్వతంత్ర అభ్యర్థి దున్నపోతుల మణి

పదవి కోసం వచ్చేవారు ఒకరు.. పరపతి కోసం వచ్చేవారు మరొకరు.... గెలిచినాక కనపడలేని వారు ఇంకొకరు.. ఇలా రాజకీయ పబ్బం గడుపుకునేందుకు నిరుపేదల ఓట్లను దండుకొని ఓడ ఎక్కేదాకా ఓడ మల్లయ్య ఓడ దిగిన తర్వాత బోడి మల్లయ్య అనే స్వార్థ రాజకీయ నాయకులను నమ్మి మోసపోకండి. మీకోసం మీ భవిష్యత్తు కోసం మన ప్రాంతానికి కనీసం మౌలిక వసతులు కల్పించే నికాసైన వారికి మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించే ఆలోచనలు చేసి మీ చూపుడు వేలు పై సిరా సుక్కను పెట్టుకోవాలని 42వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి దున్నపోతుల మణి ముక్తకంఠంతో ఓటర్లను వేడుకుంటుంది. మీ కష్టం తెలిసిన దానిగా భావితరాలకు మీ పిల్లల భవిష్యత్తును ఆలోచించి మీకు మేలు చేకూర్చాలని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన నన్ను మీ తోబుట్టుగా ఆదరించి కుర్చీ గుర్తుపై ఓట్లు వేసి భారీ విజయాన్ని చేకూర్చుపెట్టాలని వేడుకుంటుంది ఇండిపెండెంట్ అభ్యర్థి మణి.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, విశాలభారతి :**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో పాల్వంచ పట్టణంలోని 42వ డివిజన్లో పోటీలో ఉన్న అభ్యర్థులకు దీటుగా ఆ డివిజన్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన దున్నపోతుల మణి గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా డివిజన్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంత ఆడపడుచునని, వెల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని హామీ ఇస్తూనే ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఎన్ని పార్టీలు ఉన్నా, ఎందరు నాయకులు వచ్చిన మన ప్రాంతంలో ఉన్న సమస్యలు ఎవరైనా పట్టించుకున్నారా..? అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనంలోకి తీసుకొని మనస్ఫూర్తిగా ఆలోచించి అభివృద్ధికి ఎవరు తోడ్పడతారో ఆలోచించి ఆచితూసి ఓట్లు వేయాలని ఓటర్లను మణి వేడుకుంటున్నారు. ప్రజల చేతిలో ఉన్న ఆయుధం ఓటు ఒక్కటేనని అటువంటి మీ శక్తిని ఎవరికి పడితే వారికి వాడకుండా మీకోసం మీ ఆడబిడ్డలా వచ్చిన తనకు అవకాశం కల్పించి మీకు సేవ చేసే భాగ్యాన్ని ఇవ్వాలని ప్రచారంలో ప్రాధేయ పడుతున్నారు నాగమణి. రాజకీయం అంటే ఉద్యోగమో, పేరో, పరమతో కాదని అది ఒక సామాజిక బాధ్యత అంటూ ప్రజాసేవకై ఎన్నికల బరిలో దిగిన ఆమె వినూత్నంగా డివిజన్లో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్ల మన్ననలను పొందుతున్నారు. ప్రతి ఒక్కరు ఈ నెల 11వ తేదీన జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కుర్చీ గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ దేవుళ్లను వేడుకుంటుంది.




1. డివిజన్లోని సమస్యలను ప్రజలందరినీ కలుపుకొని వారి అభిప్రాయాలను స్వీకరించి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం
2. ప్రతిరోజు కార్పొరేషన్ మంచినీరు అందే విధంగా కృషి చేస్తా
3. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా తన శక్తివంచనమేరా కృషి చేస్తా
4. డివిజన్లోని వీధి దీపాలు ఎలిగే విధంగా కృషి చేస్తా
5. అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థను, రోడ్లను మరమ్మత్తులు చేయుటకు కృషి చేస్తా
6. 42వ డివిజన్ పరిధిలోని కార్మికులందరికీ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను మంజూరు చేయిస్తా
7. డివిజన్ పరిధిలోని అంగన్వాడీ కొత్త బిల్డింగుల ఏర్పాటుకు కృషి చేస్తా

### డివిజన్ కోసం నేను చేయదలచుకున్న కొన్ని అవసరమైన అభివృద్ధి పనులు ఇవే..

8. అర్హులైన వృద్ధులు వితంతువులు, వికలాంగులకు పెన్షన్ల మంజూరు కి కృషి
9. మన డివిజన్లోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా పాటుపడతా . డివిజన్లోని మహిళల కోసం నూతన డ్వాక్రా గ్రూపులకు కృషి చేస్తా
10. ప్రతిరోజు క్రమం తప్పకుండా నిత్యం ట్రాక్టర్లు వచ్చేలా చర్యలు చేపడతా
11. యువత, నిరుద్యోగులకు ప్రభుత్వం ఏర్పాటు చేసే స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మన డివిజన్లో ఏర్పాటు చేసేలా కృషి
12. ప్రభుత్వ భూములను పిల్లలు ఆడుకునే పార్కులుగా మార్చే ప్రయత్నం
13. డివిజన్లోని ప్రతి సమస్య పరిష్కారానికి ఓ కార్యాలయాన్ని 24/ 7 రోజులు ఉండేలా చూస్తా ఇలా మన డివిజన్లోని సమస్యలన్నీ తీర్చే అవకాశాన్ని మీ ఓటు మీ ఓటు హక్కు ద్వారా కల్పించి స్వతంత్ర అభ్యర్థి నైన నన్ను గెలిపిస్తే సదా మీ సేవలో ఉంటానని ఆమె ఓటర్లను కోరుతున్నారు.



